## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఇంటర్మీడియట్ జనరల్ ప్రాక్టికల్స్ ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 56, మధ్యాహ్నం 47 పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణలో, అధికారుల సహాయ సహకారాలతో ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 2,232 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2,149 మంది హాజరయ్యారు. 83 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 1,473 మంది హాజరు కావాల్సి ఉండా 1,424 మంది హాజరయ్యారు. 49 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 103 కేంద్రాల్లో 3,705 మంది హాజరు కావాల్సి ఉండగా 3,573 మంది హాజరయ్యారు. 132 మంది గైర్హాజరయ్యారు. ప్రాక్టికల్స్ పరీక్షలను ఆర్ఐఒ వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు. విద్యార్థులు శ్రద్ధగా, పట్టుదలగా పరీక్షలను రాయాలని ఆయన సూచించారు.

## ఆర్‌టిపిపిలో భూ నిర్వాసితుల ఉద్యోగాలపై

# నీలినీడలు

- నిర్లక్ష్యంగా జెన్‌కో యాజమాన్యం
- ఆందోళనలో బాధితులు
- నెరవేరని ఎమ్మెల్యే హామీ
- ధర్నాకు సిద్ధమవుతున్న భూనిర్వాసితులు

పరిశ్రమలు వస్తే అభివృద్ధికి పునాదులు పడినట్లే అని..నిరుద్యోగ సమస్య పోతుందని నిరుద్యోగులు ఆశతో ఉంటారు. కానీ పాలకులు తమ పలుకుబడితో స్థానికేతరులకు అవకాశం కల్పిస్తే... నిరుద్యోగులకు నిరాశే మిగులుతుంది. అభివృద్ధి ఆమడ దూరంలోకి వెళుతుంది. భూమిని నమ్ముకొని జీవనం సాగించే అన్నదాతలు...భూమి పరిశ్రమకు పోతే ఉద్యోగం వస్తుందని ఎదురుచూస్తున్న నిరుద్యోగులు.. కూలీలుగా అదే పరిశ్రమలో ఉండాల్సిన దుస్థితి..

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

జిల్లాలోని ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామం వద్ద రాయలసీమ తాప విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని (ఆర్‌టిపిపి) 1988 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఏర్పాటు చేశారు. అనేక ఉద్యమాల ఫలితంగా రాయలసీమలో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు ఎన్టీఆర్ రూ. 504 కోట్ల వ్యయంతో 2×210 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో శంకుస్థాపన చేశారు. అనేక బాలారిష్టాలను అధిగమించి నిర్మాణం పూర్తి చేసుకుంది. ఆర్‌టిపిపి మొదటి దశ 1995 నవంబర్ 29న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. అనంతరం ఆర్‌టిపిపి సామర్థ్యాన్ని మరింత పెంచుతూ 2×210 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన రెండో దశకు 2004 ఫిబ్రవరి 21న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుమారు రూ. 1640 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రెండోదశను సింక్రనైజేషన్ చేయడానికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి మూడవదశ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. మూడవ దశలోని ఐదవ యూనిట్ 210 మెగా వాట్లతో నిర్మాణం పూర్తి చేసుకుంది. దీంతో ఆర్‌టిపిపి మొత్తం 1050 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఆర్‌టిపిపిలో మూడు దశల్లోనీ ఐదు యూనిట్లలో1050 మెగావాట్ల విద్యుత్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా.. ఆరవ యూనిట్ ఏర్పాటు చేసేందుకు 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 3500 కోట్ల వ్యయంతో 600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఆరవ యూనిట్ 2010 సంవత్సరంలో నిర్మాణం వైపు అడుగులు పడ్డాయి. దీని నిర్మాణం బాలారిష్టల్లోనే కొనసాగింది. సుమారు 544 ఎకరాల భూమిని కలమల్ల, సున్నపురాలపల్లె గ్రామాల రైతుల వద్ద నుంచి ఎపి జెన్ కో కొనుగోలు చేసింది. ఇందుకు సుమారు 400 మంది భూ నిర్వాసితులు ఉన్నారు. భూములు కోల్పోయిన వారికి కల్పించాల్సిన ఉద్యోగ భద్రతలో జెన్ కో నిర్లక్ష్యం చేస్తోందని బాధితులు వాపోతున్నారు. 2015లో సింక్రనైజేషన్ చేసిన సమయంలో కేవలం 80 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని, ఇంకా 110 మంది భూ నిర్వాసితులు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌టిపిపిలో సుమారు 268 జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని, వాటిని అర్హత కలిగిన భూ నిర్వాసితులకు ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజక వర్గంలోని 39 మందికి వయసుతో నిమిత్తం లేకుండానే ఆర్‌టిపిపిలో జెపిఎ (జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్)ఉద్యోగాలు ఇచ్చారని బాధితులు వాపోతున్నారు. నెల్లూరులోని థర్మల్ ప్లాంట్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వీరిని జీవో -69 పేరుతో తీసుకొచ్చి ఆర్‌పిపిలో ఉద్యోగాలు ఇచ్చారని భూ నిర్వాసితులు వాపోయారు. న్యాయ బద్ధంగా తమకు రావాల్సిన ఉద్యోగాలు స్థానికేతరులకు ఇవ్వడంపై ఆందోళన బాట పట్టడానికి సిద్ధం అవుతున్నామని బాధిత భూ నిర్వాసితులు తెలిపారు. నీలి నీడలు కమ్ముకున్న భూ నిర్వాసితుల ఉద్యోగాలపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకావాలని వారు విన్నవిస్తున్నారు.

### లక్షలు విలువ చేసే భూములు కోల్పోయాం..

లక్షల విలువ చేసే భూములను కోల్పోయి చాలీచాలని జీతాలతో జీవనం సాగించే పరిస్థితుల్లో ఉన్నాం. మరికొందరు అటు భూములు కోల్పోయి ఇటు ఉద్యోగాలు రాక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన 118 మందికి పర్మినెంట్ ఉద్యోగాలు యాజమాన్యం కల్పించాలి. 330 జెపిఎ ఉద్యోగాలు ఖాళీలు ఉన్న నోటిఫికేషన్ వదలడం లేదు. ఖాళీల స్థానంలో భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**-మహేశ్వరి, భూ నిర్వాసితురాలు, కలమల్ల**

### ధర్నాలు చేస్తే కేసులు పెడతామంటూ బెదిరింపులు..

2011లో మా భూములను ఆర్‌టిపిపి నిర్మాణం కోసం తీసుకున్నారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటికి కొంత మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన వారికై ఎన్నిసార్లు ధర్నాలు చేసినా లెటర్లు ఇచ్చి మభ్య పెడుతున్నారు. ధర్నాలు చేస్తే కేసులు పెడదామంటూ యాజమాన్యం బెదిరింపులకు పాల్ప డుతున్నారు. తిరిగి ఆందోళన బాట పట్టడానికి సిద్ధమవుతున్నాం. హామీలు కాకుండా భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ఆందోళనలు చేస్తూనే ఉంటాం.

**- నాగేశ్వరరెడ్డి, భూ నిర్వాసితుడు, కలమల్ల.**

### ఎమ్మెల్యే హామీకి ఏడాది..

భూ నిర్వాసితుల ఉద్యోగాలకై ఎన్నిసార్లు ధర్నాలు చేసిన యాజమాన్యం పట్టించుకోలేదు. 2022 నవంబర్‌లో 22 రోజులపాటు ఆర్‌టిపిపి 600 మె.వా గేటు ముందు బైఠా యించి రిలే నిరాహార దీక్షలు చేపట్టాం. అప్పట్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దీక్షా శిబిరం వద్దకు వచ్చి నెల రోజుల్లో భూమి కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. సంవత్సరం దాటినా ఇప్పటివరకు ఎమ్మెల్యే హామీ నెరవేరలేదు. 2010లో అప్పటి కలెక్టర్ అనిల్‌కుమార్, యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఐటి చదివిన వారికి కచ్చితంగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ పత్రం ఇచ్చారు. గత నెలలో కూడా భూ నిర్వాసితులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి పది ఉద్యోగాలు కల్పించారు.

**- విజయ్ కృష్ణ, భూ నిర్వాసితుడు, కలమల్ల.**

# ప్రత్యామ్నాయమే

- రబీ సాగు 67 శాతమే
- బుడ్డశనగ దిగుబడి ప్రారంభం
- జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు వెల్లడి

**ప్రజాశక్తి- కడప ప్రతినిధి**

ముఖా ముఖి..

**జిల్లాలో ప్రత్యామ్నాయ పంట దిగుబడులకు గిట్టుబాటు ధర లభిస్తోంది. నువ్వులు, మినుములు, జొన్న ఉత్పత్తులకు ఆశావహమైన ధర పలుకు తోంది. ఈఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాకు వరదాయనులైన తుంగభద్ర, శ్రీశైలం జలాశయాల్లో నీటికొరత శాపంగా మారింది. ఫలితంగా జిల్లాలోని కెసి కెనాల్, బ్రహ్మంసాగర్ ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో 2023-24 రబీలో సాగు 67 శాతానికి పరిమితం కావడం ఆందోళన కలిగిస్తోంది. సీజన్ పొడవునా ఆసాంతం నార్త్ ఈస్ట్ పంటలైన నువ్వులు తదితర పంటలు సాగవుతున్న నేపథ్యంలో స్పష్టత కొరవడింది. ఈనేపథ్యంలో నెలాఖరు నాటికి సుమారు 80 శాతానికి పంటల సాగు చేరుకునే అవకాశం ఉందని పేర్కొంటున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎ. నాగేశ్వరరావుతో ప్రజాశక్తి ముఖా ముఖి...**

**రబీ సాగు గురించి తెలపండి?**

2023-24 రబీ సీజన్‌లో 3,07,000 ఎకరాల సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగు కావాల్సి ఉంది. ఈఏడాది రబీ సీజన్ మొదలు నుంచి నేటి వరకు తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 2.005 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. ఈలెక్కన 67 శాతం విస్తీర్ణంలో విత్తనం పడింది. మిగిలిన లక్ష ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది.

**ప్రత్యామ్నాయం అమలు తీరు తెలపండి?**

ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు ఆశించిన రీతిలో సాగడం లేదు. రబీ సీజన్‌లో పడిన రెండు లక్షల ఎకరాల్లో మూడింట ఒక వంతు విస్తీర్ణంలో ప్రత్యామ్నాయం ప్రణాళిక అమలు చేయడమైంది. ఇందులో మినుములు, పెసలు, జొన్న, అలసంద, ఉలవలు, కందులను గణనీయంగా సాగు చేయడం జరిగింది.

**బుడ్డశనగ దిగుబడులపై స్పందించండి?**

జిల్లాలో బుడ్డశనగ సాగు విస్తీర్ణం 2,30 లక్షల ఎకరాలు. ఇందులో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 50 శాతానికి పరిమితమైంది. బుడ్డశనగ స్థానంలో గణనీయమైన విస్తీర్ణంలో మినుము పంట సాగు కావడమైంది. బుడ్డశనగ పంట కోతలు ఊపందుకున్నాయి. దిగుబడులు ఎకరాకు రెండు, మూడు క్వింటాళ్లకు పరిమితం కానున్నట్లు తెలుస్తోంది. పూర్తి పంటల కోత అనంతరం దిగబడులపై స్పష్టత లభించే అవకాశం ఉంది.

**గ్యాప్ సర్టిఫికెట్ ఏమిటి?**

ఆర్గానిక్ వ్యవసాయానికి సంబంధించిన సర్టిఫికెట్. కడప, గుంటూరు జిల్లాల్లో ఆర్గానిక్ వ్యవసాయం పెద్దఎత్తున సాగుతోంది. ఇందులోభాగంగా ఈనెల 12న కడప జిల్లాకు చెందిన ఒఎఫ్‌పిఒ ఢిల్లీలో ఎన్‌డిసి అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకోనుంది.

**డ్రోన్ టెక్నాలజీ లభ్యత ఎలా ఉంది?**

జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున డ్రోన్ అందించాల్సి ఉంది. మొదటి విడతలో భాగంగా 30 మందిని గుర్తించాం. ఇందులో 25 డ్రోన్స్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

**ఇన్‌పుట్ సబ్సిడీ నిధుల పెండింగ్ ఎంత?**

గతేడాది డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాల ధాటికి నష్ట పోయిన 7,521 రైతులకు సుమారు రూ.7కోట్ల పరిహారం ప్రతి పాదనలు అందజేశాం.

**ఇకెవైసి నమోదు ఎలా ఉంది?**

ఇకెవైసి నమోదు వేగవంతంగా సాగుతోంది. ఇప్పటికి 87 శాతం నమోదైంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మూడవ స్థానంలో ఉన్నాం.

# సమ్మె హామీలను అమలు చేయాలి

## అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

అంగన్‌వాడీల సమ్మె విరమణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. కడప సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆదివారం అంగన్‌వాడీ సమావేశం నిర్వహించారు. సమ్మె కాలంలో జిఒ, పలు సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించి నిరాహార దీక్షకు కూర్చుని మొదటి సారి జిల్లాకు వచ్చిన సుబ్బరావమ్మకు అంగన్‌వాడీలు సాధారణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు, అన్ని సంఘాల మద్దతు లభించిందని పేర్కొన్నారు. 42 రోజుల పాటు సమ్మె నిర్వహించి ప్రభుత్వ నిరంకుశ చర్యలను అడ్డుకున్నామని చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మొండిగా వ్యవహరిస్తే అంగన్‌వాడీలు జగమొండిగా వ్యవహరించి కొన్ని హామీలను సాధించుకున్నారని తెలిపారు. ఎస్మా ప్రయోగించిన తరువాత అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని, చలో విజయవాడకు పిలునిచ్చామని తెలిపారు. అంగన్‌వాడీల సమ్మె ఒక చారిత్రాత్మకం అన్నారు. సమ్మె కాలంలో కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జులైలో ఎంత వేతనం పెంచుతారన్నది వేచి చూడాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న నిర్వహించే గ్రామీణ బంద్‌లో అంగన్‌వాడీలు భాగస్వాములు కావాలని కోరారు. సెంటర్లను నడుపుతూ 2, 3 గంటలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీదేవి, బి లక్ష్మీదేవి, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి అంజనీదేవి, అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

## కార్యదీక్షాపరులు డాక్టర్ అంకన్న

**కడప అర్బన్ :** కార్యదక్షత కలిగిన ప్రొఫెసర్ నాగుల అంకన్న ఆదర్శనీయమైన పాలనను అందించి రాయలసీమ విశ్వవిద్యాలయాభివద్ధికి కృషి చేస్తారని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలోని రాయలసీమ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్ గా నియమితులైన యోగి వేమన విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ అంకన్నను జిల్లా రచయితల సంఘం ఘనంగా సత్కరించింది. పాత బస్టాండ్ సమీపంలోని జిల్లా కార్యాలయంలో ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ సహ ఆచార్యులుగా వైవీయూలో ప్రవేశించి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎదిగిన డాక్టర్ అంకన్న విశ్వవిద్యాలయంలో వసతి గహ సంక్షేమ అధికారిగా, కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్‌గా, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సభ్యులుగా, ఎగ్జామినేషన్ బ్రాంచ్ అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్‌గా, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్, పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా ఇంకా పలు పరిపాలనాపరమైన విధులను నిర్వర్తించి విజయవంతంగా పూర్తి చేశారు. రచయితల సంఘం గౌరవాధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ సౌమ్యుడుగా అంకన్న అందరి మన్ననలు అందుకున్నారని తెలిపారు. వైవీయూ జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ మాట్లాడుతూ అంకన్న అమెరికా మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ పైన పరిశోధన చేశారని అందువల్లే ఆ భావాలు ఆయనలో కనిపిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకష్ణ శాస్త్రి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరచారి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలి రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రతినిధులు డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ అనుగూరి చంద్రశేఖర్ రెడ్డి, కొండూరు స్వతంత్ర బాబు, సంగీతవిద్వాంసులు వలసిగాండ్ల సుధాకర్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్‌పై పెదవి విప్పండి : యుటిఎఫ్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పోస్టర్లు అతికిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ అమలుపై ప్రభుత్వం పెదవి విప్పాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను కలెక్టరేట్ ఎదుట, డిఇఒ కార్యాలయం, కడప నగరంలోని పలు ప్రాంతాలలో గోడలకు అతికించి పాత పెన్షన్ ప్రకటించే వారికే తమ ఓటుతో పాటు కుటుంబ సభ్యుల ఓట్లు వేస్తామని నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇచ్చిన హామీని అమలు చేయక పోను నాలుగు సంవత్సరాల తర్వాత జిపిఎస్ అనే మరో దుర్మార్గపూరితమైన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగించడమేనని తెలిపారు. పాత పెన్షన్ సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలను కలిసి రాజకీయ అంశంగా మారుస్తామని, అందులో భాగంగానే ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదంతో పోస్టర్ల ద్వారా తమ న్యాయబద్ధమైన సమస్యను రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పాత పెన్షన్ సాధన సమస్యను ప్రజల్లోకి కూడా తీసుకువెళ్తామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పాత పెన్షన్ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, నాయకులు కరీముల్లా, గోపీనాథ్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలుస్తాం

**కడప అర్బన్ :** వైసిపి నాయకులు పెట్టే అక్రమ కేసులకు టిడిపి కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవి భరోసా ఇచ్చారు. ఆదివారం అక్రమ కేసుతో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న టిడిపి కార్యకర్త అరిపుల్లా కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరీఫ్ కుటుంబంపై డిప్యూటీ సిఎం సోదరుడు, అతని అనుచరులు పోలీస్ స్టేషన్‌లోనే దాడి చేసి, తిరిగి అధికారం ఉపయోగించి అక్రమ కేసుతో జైలుకు పంపించారని మండిపడ్డారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీ అని, అక్రమ కేసులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిస్టు రఘు మృతి బాధాకరం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

రఘు మృతదేహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాసులురెడ్డి

ప్రముఖ ఆర్టిస్టు, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో చురుగ్గా పని చేస్తూ గోడ రాతల్లో అద్భుతంగా ప్రతిభ చూపిన ఆర్టిస్టు రఘు మృతి బాధాకరమని సిఐటియు జిల్లా అధ్య క్షులు శ్రీనివాసులురెడ్డి, వామపక్ష ప్రజాతంత్ర వాదులు భాస్కర్, మల్లికార్జున, రాజావెం గల్‌రెడ్డి, ఆనందు, రఘునాథరెడ్డి అన్నారు. ఆదివారం రఘు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరితో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు మనోహర్, నాయకులు ఎం.పాపిరెడ్డి, జి.నారాయణరెడ్డి, పి.చంద్రారెడ్డి, ఎం.ఆం.నాయక్, డి.ఎం.ఓబులేసు, అన్వేష్, సునీల్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంపాయిస్ ఫెడరేషన్ నాయకులు ఆనందరావు, జెవివి నాయకులు దేవదత్తం, శివరాం, వెంకటేశ్వర్లు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజామణి, ఎల్‌ఐసి రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తరాల పోటీలు

**కడప అర్బన్ :** కడప ప్రధాన తపాల కార్యాలయంలో ఎఎస్‌పి భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు ఉత్తరాల లేఖ పోటీలు నిర్వహించారు. ఆదివారం తపాల కార్యాలయంలో నిర్వహించిన పోటీలకు అధికారులు విజయ భాస్కర్, సుబ్బరాయుడు, మునాఫ్, సునీతదేవి, శివ గోపాలకృష్ణ ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో ముగ్గురిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపుతారు. తపాలశాఖ ప్రతి ఏడాది యుపియు నిర్వహిస్తుంది. విద్యార్థుల్లో పోటీతత్వం అలవాటు చేసే ప్రక్రియను కొనసాగిస్తూ ఉంది.

## బలిజల అణిచివేతను తిప్పికొడతాం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

వైసిపిలో బలిజల అణిచివేతను తిప్ప కొడతామని జిల్లా బలిజ సంఘం నాయకులు హెచ్చరించారు. ఆదివారం హరి టవర్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో ఒక్క సీటుకూడా వైసిపి బలిజలకు ఇవ్వలేదని పేర్కొన్నారు. టిడిపి రాజంపేట ఎంపి అభ్యర్థిగా సుగవాసి సుబ్రహ్మణంను ప్రకటించిందని తెలిపారు. బలిజలు ఐక్యంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. చిత్తూరు ఎంఎల్‌ఎ శ్రీనివాసులుకు మొండి చేయి చూపిన జగన్ రాజ్యసభ సీటు ఇస్తామని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. వైసిపిలో బలిజల అణిచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో బలిజ సంఘం రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, నాగరాజు, వెంకటసుబ్బయ్య, మునయ్య, రామచంద్రయ్య, శ్రీనివాస్, బండారు జగన్నాథరావు, భరత్, శివ, కృష్ణయ్య, అంజి, ఈశ్వర్ పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే విజయం మీదే : ఎమ్మెల్సీ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మీదేనని ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎం.వి.రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం అక్కాయపల్లెలో ఉన్న సాయిబాబా విద్యా సంస్థలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలకు సమయం 30 రోజులు ఉందని పేర్కొన్నారు. ప్రణాళికా బద్ధంగా చదువుతూ విజయాలన్ని అందుకోవాలని పిలుపు నిచ్చారు. ఇష్టంతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. పాఠశాల వైస్ చైర్మన్ ఎం.వి.సాయిసుధీర్‌రెడ్డి మాటాడుతూ పాఠశాలలో విద్యార్థులను ప్రణాళికా బద్ధంగా చదివిస్తున్నామని తెలిపారు. మంచి ఫలితాలు తీసుకువస్తామన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ ఎం.వి.శ్రీదేవి మాట్లాడుతూ పోయిన సమయాన్ని తిరిగి తీసుకురాలేమని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల ఉండి ఒత్తిడిని జయిస్తే విజయం సాధిస్తారని తెలిపారు. పట్టుదలతో చదవాలని చెప్పారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వల్లూరు :** కడప - తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురంలో వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పం దన లభించింది. ఆదివారం కడప నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ దత్తు డాక్టర్ నరేంద్రరెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ వైద్య శిబిరంలో రక్త పోటు, మధు మేహ ంతో పాటు మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి వైద్యం ఉచి తంగా చేశారు. అనంతరం ఉచితంగా మం దులు అందజేశారు. శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో రమణారెడ్డి, వంకదారి ఆంజనేయులు, ఉత్తమరెడ్డి పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

## రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజాశక్తి - కడప**

మీడియాతో మాట్లాడుతున్న శ్రీరాములు

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్య క్షులు గుండకుంట శ్రీరాములు తెలిపారు. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, గతంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం రెండు కూడా పూర్తిగా వైఫల్యం చెందాయని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భారతదేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 12న కడపకు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ కో-ఆర్డినేటర్ సుధాకర్‌బాబు రానున్నారని కార్యక్రమానికి జిల్లాలోని అసెంబ్లీ కో-ఆర్డినేటర్లు, మండల, పట్టణ అధ్యక్షులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పిసిసి డెలిగేట్, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

శుద్ధి నీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

మండల పరిధిలోని మేకల బాలాయపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధి నీటి కేంద్రాన్ని ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. శుద్ధి నీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాలయ్య, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

## రామాలయం శంకుస్థాపనలో 'పుట్టా'

**ప్రజాశక్తి - దువ్వూరు**

ఎర్రబల్లి గ్రామపంచాయతీ పరిధి గోపులాపురం గ్రామంలో ఆదివారం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ శ్రీ సీతారామాలయ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సుధాకర్ యాదవ్‌ను పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, రాంబాబు, పొలిమేర రవీంద్రరెడ్డి, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మైదుకూరు :** తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం మైదుకూరు మున్సిపాలిటీ 20వ వార్డు కోనాయపల్లి గ్రామంలో గురప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ధనపాల జగన్, అన్నవరం సుధాకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, వెంకటేష్, నాగ మునయ్య, ఆకుల కీష్టయ్య, మేకల బాబు, ధనపాల రవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

మాట్లాడుతున్న జడ్‌పిటిసి బాలయ్య

2019 ఎన్నికల ముందు చేసిన ప్రతి హామీని నెరవేర్చి, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు రానున్న ఎన్నికల సమరానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఎర్రగుంట్లలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలో జగనన్న పాలన సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని పేర్కొన్నారు. ఇవి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు వైసిపి పాలనపై అసత్యాలను ప్రజల్లో ప్రచారం చేస్తున్నాయన్నారు. వీటిని బలంగా తిప్పికొట్టాలన్నారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ధి పొందారో ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. సమావేశంలో వైసిపి నాయకుడు సత్తార్ పాల్గొన్నారు.

# క్రైం కార్నర్

మృతుడు లక్ష్మీనాథరావ్, సాయిలక్ష్మినాథరావు (ఫైల్‌ఫొటో)

## రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి

**ప్రజాశక్తి - మైదుకూరు/ ప్రొద్దుటూరు**

మైదుకూరు సమీపంలోని బాలాజీ స్టీల్ ఫ్యాక్టరీ వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రొద్దుటూరుకు చెందిన నిప్పాని సాయిలక్ష్మినాథరావు (40) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మృతుడు ప్రొద్దుటూరులో ఫొటోగ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం పెళ్లి ఫొటోలు తీసేందుకు ప్రొద్దుటూరు నుండి కడపకు మోటర్ సైకిల్‌లో బయలుదేరాడు. సంఘటనా స్థలం వద్దకు రాగానే వెనుక వైపు నుండి కారు ఢీకొంది. కొద్దిదూరం ఈడ్చుకు వెళ్లడంతో సాయిలక్ష్మినాథరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ప్రొద్దుటూరుకు చెందిన పాత్రికేయుడు శీను సోదరుడు. ఈ ప్రమాదంలో కారు డ్రైవరుకు కూడా గాయాలైనట్లు తెలిసింది. కారును అక్కడే వదిలేసి చికిత్స నిమిత్తం వెళ్లినట్లు సమాచారం. మృతుడి భార్య ప్రస్తుతం గర్భిణి అని సమాచారం. మైదుకూరు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## గొలుసు దొంగ అరెస్టు

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

గత నెల జనవరి 25న పులివెందుల టౌన్ కదిరి రోడ్డు పక్కన గల ఇంటిలో మహిళ ఒంటరిగా ఉండగా మాస్కు ధరించి ఒక గుర్తుతెలియని వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి కత్తి చూపించి మహిళపై దాడి చేసి మెడలోని రెండు తులాల గొలుసు లాక్కెల్లిన కేసులో దొంగను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్‌కు వచ్చిన సమాచారం మేరకు పులివెందుల పట్టణ సీఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ అరుణ్‌రెడ్డి సిబ్బందితో ముద్దనూరు రింగ్ రోడ్‌లో అనుమానంగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని విచారించారు. తన పేరు మల్లెల వెంకటేష్ అని గత నెల 25న కదిరి రోడ్డులో ఇంటిలోకి ప్రవేశించి కత్తి చూపి బంగారు గొలుసులు లాక్కెళ్లానని నేరం ఒప్పుకున్నారని పోలీసలు తెలిపారు. అతని వద్ద నుండి రెండు గొలుసులు స్వాధీనం చేసుకున్నామని డిఎస్‌పి వినోద్‌కుమార్ తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్‌పి వినోద్‌కుమార్

# ఆర్‌బికెల్లో సిబ్బంది కొరత

గురజాలలో మూతబడిన రైతు భరోసా కేంద్రం

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె) అలంకార ప్రాయంగా మారాయి. సిబ్బంది కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 12 ఆర్‌బికెలను దాదాపు రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించారు. ముఖ్యంగా మండలంలో 12 కేంద్రాలకుగానూ కేవలం ఎనిమిది కేంద్రాల్లో మాత్రమే అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన చోట్ల సిబ్బంది లేకపోవడంతో రైతులు తమ సమస్యల కోసం కేంద్రాల వద్దకు వచ్చి వెనుదిరిగి వెళుతున్నారు. గురజాల ఆర్‌బికెలో పనిచేస్తున్న వీరారెడ్డికి పదోన్నతి గతేడాది ఆగస్టులో వచ్చింది. అప్పటినుంచి రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో ఇన్‌ఛార్జి పాలన నడుస్తోంది. అయితే రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు పంట నమోదు చేయించుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. సిబ్బందిని తమ వాహనాలలో రైతులు ఎక్కించుకొని పోయి పంట నమోదు చేయించుకున్నారు. ఇంకా చాలామంది రైతులు పంట నమోదు కాకపోవడంతో ఆర్‌బికెల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి సాగు చేసిన రైతుల పొలాలను పరిశీలించి పంట నమోదు చేసేవారు. సిబ్బంది రెగ్యులర్‌గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

**ఎరువులకే దిక్కే లేదు..**

గతంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావలసిన యూరియా, డిఎపి, ఫొటాస్, ఇతరత్రాఎరువులను రైతు భరోసా కేంద్రంలోని ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విక్రయించేవారు. ప్రస్తుతం సిబ్బందిలేని చోట విక్రయాలు నిలిపేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర యూరియా బస్తా రూ.267 కాగా.. ఎరువుల దుకాణదారులు రూ.300 విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అధికంగా చెల్లిస్తున్నామని తెలిసినప్పటికీ చేసేదేంలేక చెల్లించాల్సిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు.

**ఉన్నతాధికారులకు తెలియజేశా..**

ఆర్‌బికెల్లో సిబ్బంది కొరత విషయం ఉన్నతాధికారులకు వివరించాం. సిబ్బంది లేకపోవడంతో పనులు నిలిచిపోతున్న విషయం వాస్తవమే.

**- శివమోహన్‌రెడ్డి, ఎఒ**

## పారదర్శక ఓటర్ల జాబితాను రూపొందించాం

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారదర్శక ఓటరు జాబితాను రూపొందించామని ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలు అందితే ఎప్పటికప్పుడు జాబితా సవరించనున్నట్లు తెలిపారు. పులివెందుల ఆర్‌డిఒ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాపై, ఎన్నికల సన్నద్ధతకు చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 22న ఓటర్ల తుది జాబితా విడుదల చేశామన్నారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 301 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు

మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు

సమాచారం అందించామన్నారు. తుది జాబితాలో 1,10,829 మంది పురుష ఓటర్లు, 1,16,605 మంది మహిళల ఓటర్లు, 19 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి.. మొత్తం 2,27,453మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 403 సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు. తుది జాబితా ప్రచురణ ప్రకారం మొత్తం చేర్పులు 7,811 కాగా తొలగించిన ఓటర్లు 5,735గా నమోదయ్యాయన్నారు. తుది జాబితా ప్రకటించిన అనంతరం పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 10వ తేదీ వరకు ఫారం-6లో 1003, ఫారం-7లో 347, ఫారం-8లో 1,185 మొత్తం 2,535 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో సంబంధిత ఫారంలో, ఆన్‌లైన్ ద్వారా అందే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడు తున్నామన్నారు. కార్యక్రమంలో పులివెందుల తహశీల్దార్ రమేష్‌బాబు, ఎలక్షన్ డీటీ జగదీష్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు తగవు : టిడిపి

**ప్రజాశక్తి - వేంపల్లె**

టిడిపి నేత ఆర్.శ్రీనివాసరెడ్డి కుటుంబంపై వ్యక్తిగత దూషణలు చేయడం వైసిపి నేత అహమ్మద్ బాషాకు తగదని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పూల అల్లాబకష్ పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఆర్ కుటుంబం ఎలాంటిదో జిల్లా ప్రజలు తెలుసునని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టి కూడా ముస్లిం మైనార్టీలకు అంజాద్‌బాషా ఎలాంటి సహాయం, అభివృద్ధి కోసం పని చేయలేదని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా సోదరుడు అహమ్మద్ బాషా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏక వచనంతో శ్రీనువాసరెడ్డి, మాధవిపై మాట్లాడడం భావ్యం కాదన్నారు. రాబోవు కాలంలో పూర్తిగా ఇబ్బందులు పడుతారని వారు వైసిపి నాయకులను హెచ్చరించారు. ఆర్ఆర్ కుటుంబంపై చేసిన వ్యక్తి గత దూషణలను మన్నించమని కోరుకొంటే మీకు విలువలు ఉంటాయని సూచించారు. ముస్లింలు టిడిపి

విలేకరులతో మాట్లాడుతున్న మహమ్మద్ షబ్బీర్

వైపే ఉన్నారని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు ఇలియాస్, పీరా సాహెబ్, మహబూబ్ షరీఫ్ అల్లాబకష్, డాక్టర్ కరీముల్లా, వెల్డింగ్ బాషా, అబ్దుల్, మహమ్మద్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేదెన్నడో?

నిమ్మకాయల మండీల వద్ద నిలిచిపోయిన వాహనాలు

**ప్రజాశక్తి - వేంపల్లె**

స్థానిక పులివెందుల రోడ్డులోప్రయాణికులకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడంలేదు. రోడ్డు విస్తరణలో భాగంగా సిమెంటు రోడ్డు పనులు జరుగుతున్నాయి. దీంతో మోటర్ బైకులతోపాటు పెద్ద వాహనాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ప్రతి రోజూ పులివెందుల రోడ్డు వైపు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. కొందరు వాహనాలను పార్కు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అత్యవసర పనుల కోసం వేళ్లేవారు ఇబ్బందులుపడుతున్నారు. వారానికి మూడు రోజులు రైతులు నిమ్మకాయల మండీల వద్దకు నిమ్మకాయలను ఆటోలో తీసుకొని వస్తుంటారు. ఆటోలో ఉన్న నిమ్మకాయలను కిందికి దింపుకుని ఆటోలు కూడా మండీల వద్దే నిలుపుతుండడంతో గంటల కొద్దీ వాహనాలు అటుఇటు నిలిచి పోతున్నాయి. ఆదివారం ఎక్కువగా రైతులు మండీల వద్దకు నిమ్మకాయలను వేసుకొని రావడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనాలు నిలిచి పోవడంతో బస్సుల్లో, వాహనాల్లో ఉండే ప్రయాణికులు ఒక పక్క ఎండకు, మరో వైపు దుమ్ముకు అవస్థలు పడ్డారు. ఓ వైపు రోడ్డు పనులు, మరో వైపు నిమ్మకాయల మండీ వద్ద అడ్డంగా పెట్టిన వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతున్నదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులు నిమ్మకాయల మండీల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## వైసిపిలో పలు కుటుంబాలు చేరిక

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు/ ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలో మత్స్యకాలనీలోని ఎన్జీఓ కాలనీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ వేంపల్లి సురేంద్రనాథ్‌రెడ్డి(సూరి), ఆయన అనుచరులు దాదాపు 300 కుటుంబాలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని 5.70 కోట్ల మందికి ఏదో విధంగా మేలు జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఆయా సామాజిక వర్గాలు తమకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందా లేదా అనే విషయాన్ని గమనించాలని కోరారు. ప్రతి విషయంలోనూ జవాబుదారితనంతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా, జనరంజక పాలన సాగుతోందని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ కూడా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అభివృద్ధి చెందిందన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామని, అందుచేతనే టిడిపి వారు కూడా వైసిపి వైపు మొగ్గుతున్నారన్నారు. సూరి చేరికతో కొత్తపల్లి పంచాయతీలో వైసిపి బలం పెరుగుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైసిపి మెజార్టీ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో

వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసిపి సీనియర్ నాయకుడు కొవ్వూరు రమేష్‌రెడ్డి, జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు

**ప్రజాశక్తి- పులివెందుల రూరల్**

పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప సహకారంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, నృత్య శిక్షకుడు సూర్య కుమార్, ఎఒ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**ప్రజాశక్తి - మైదుకూరు**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం మైదుకూరులో ఆదివారం ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారి శాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం నుండి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చతుర్వేద పారాయణం వంటి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్రకు ప్రతీకగా ఐదు మంది ఆర్యవైశ్య అమ్మాయిలను అమ్మవారి ప్రతిరూపంగా వేషాలు వేయించి వారితో పూజలు చేయించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఎలిశెట్టి ప్రసాద్, దొంతు వెంకటసుబ్బయ్య, పెండేకంటి సంజీవ్ కుమార్, పబ్బతి గోపాల్, దరిశా సునీల్, మిట్ట సురేష్, మల్లిపెద్దు హరినాథ్, ఆర్యవైశ్య మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మేపల్లిలో భూపేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు

## గెలుపే లక్ష్యంగా పని చేయండి

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి, ఒంటిమిద్దె, బి.ఆర్.కొట్టాల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు రాజారెడ్డి (రాజశేఖర్‌రెడ్డి) సమక్షంలో భూపేష్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ మీ చేరికతో గ్రామంలోనే కాక జమ్మలమడుగు టిడిపికే బలం చేకూరిందన్నారు. పార్టీ అభివృద్ధి చెందాలంటే ఈ రెండు నెలలు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. టిడిపి, దేవగుడి కుటుంబం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు బుర్ర హరినాథ్‌రెడ్డి, ఉప్పులూరు చౌరెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్, గోపాల్, భానుప్రసాద్, చౌడయ్య, పెద్ద చౌడయ్య, మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బాబుల్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, అంకన్న, మధు, బి.ఆర్ కొట్టాల రాంబాబు, రసూల్ నాయక్‌తోపాటు మరో 30 మంది ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, దేవగుడి యూత్, కిరణ్ రాయల్, పొన్నతోట బ్రదర్స్, డాక్టర్ హనుమంతు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి శ్రేణులు

## చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు( పుట్టపర్తి సర్కిల్)**

వైసిపి ప్రభుత్వం సంక్షేమం మీద ఖర్చు చేసిన డబ్బులు సమానంగా అభివృద్ధి మీద ఖర్చు చేసుంటే రాష్ట్రాభివృద్ధి చెందేదని ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరితరెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారు పర్యటించారు. కార్యక్రమలో సునీల్‌కుమార్, ఇట్టే చౌడమ్మా, ఇట్టే సుజాత, గంజికుంట ఆంజనేయులు, సుబ్బరాయుడు, పల్లా లక్ష్మీదేవి, పాణ్యం సుబ్బరాయుడు, రాఘవ, శూలం శివప్రసాద్, నరసింహ, పట్నం మాబాషా, గగ్గుటూరి గౌస్ మొద్దీన్, గోపవరం ద్వారకానగర్ సుధాకర్ యాదవ్, మార్తల ప్రతాప్‌రెడ్డి, ఉక్కు సైనికులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో పుట్టా సుధాకర్ యాదవ్

## టిడిపిలో పలువురు చేరిక

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండలం పరిధిలోని ఆంజనేయ కొట్టాల పంచాయతీ కొత్త పుల్లూరు ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలో ఆదివారం వైసిపి నుంచి శీలం చెన్నయ్య. మీసాల నాగరాజు. శీలం శివ. శీలం బాబ్జి, మీసాల శివశంకం, మీసాల నాగ సుబ్బయ్య, మీసాల నవీన్, పెద్దరామయ్య, సుబ్బరాయుడు, బుజ్జి రామ్మోహన్, బలరాం వారి అనుచర వర్గానికి చెందిన 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, పార్టీ మండల ఇన్‌ఛార్జి తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్రా, టిడిపి సీనియర్ నేత సందుల నాగశివారెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, భూమయపల్లె సర్పంచ్ కొంగాని వెంకట సుబ్బయ్య యాదవ్, చెన్నముక్కపల్లె నాయకులు నరసింహులు యాదవ్, తుట్టే రాము యాదవ్, ఐ టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి సుబ్బయ్య వీరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

మండల పరిధిలోని శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగి రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమ ఉద్యోగ భద్రతకు ప్రభుత్వానికి అనేక రూపాల్లో విన్నవించుకున్నామన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం చెల్లించాలని, సకాలంలో జీతాలివ్వాలని ఆయన కోరారు. సాధారణ, ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి ఎం.షర్మి ఎంపిక

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

కేంద్ర ప్రభుత్వ విద్యా వైజ్ఞానిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10,11 తేదీల్లో వైఎస్ఆర్ జిల్లా బద్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి 'ఇన్‌స్పైర్ అవార్డ్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన'లో పులివెందుల శ్రీ విద్యాధరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎం.షర్మి ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాకు జిల్లాస్థాయి మొదటి బహుమతి లభించింది. మార్చి మొదటి వారంలో చిత్తూరు నగరంలో జరగబోయే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. కడప ఆర్‌జెడి రాఘవరెడ్డి సారధ్యంలో ప్రారంభమైన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఎం.షర్మి తన మొదటి బహుమతి, మొమెంటో కడప జిల్లా సమగ్రశిక్షా ప్రాజెక్ట్ అధికారి ఎ.ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నది. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎం.షర్మిని పాఠశాల కరస్పాండెంట్ పి.నాగరాజు, సిఇఒ డి.భానుప్రకాష్, ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థి ఎం.షర్మి